PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 01-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 121 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## దుర్గం చెరువు ఆక్రమణలకు చెక్ పెట్టిన హైడ్రా

నగరంలోని దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా అధికారులు చెక్ పెట్టారు. మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువులో దాదాపు 5 ఎకరాల మేర ఉన్న ఆక్రమణలను హైడ్రా సిబ్బంది మంగళవారం తొలగించారు. చెరువులో మట్టితో నింపి వాహనాల పెయిడ్ పార్కింగ్ కోసం వినియోగించి ప్రతి నెలా రూ.50 లక్షల వరకూ అద్దెలు వసూలు చేస్తున్న దందాకు తెరదించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని ఆక్రమణలను తొలగించారు. అక్కడి వాహనాలను ఖాళీ చేయించి ప్రస్తుతానికి ఫెన్సింగ్ వేశారు. తర్వాత మట్టిని తొలగిస్తామని అధికారులు తెలిపారు. కబ్జాల పర్వంపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు.
ఐటీ కారిడార్‌లో ఒకప్పుడు 160 ఎకరాల మేర ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 116 ఎకరాలుగా మిగిలిపోయింది. చెరువుకు ఉత్తర దిశ మినహా.. మూడువైపులా ఆక్రమణలకు గురైంది. కబ్జాల పర్వం ఎలా సాగిందో ఎన్‌ఆర్‌ఎస్‌సీ అందించిన శాటిలైట్ చిత్రాలు కళ్లకు కడుతున్నాయి.

### జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు

# ఫీల్డ్ ఉండాల్సిందే

– వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి – కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్ లో ఉండాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించగా, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### యూరియా సరఫరా కొనసాగుతోంది

# రైతులు ఆందోళన చెందవద్దు

– రాష్ట్రంలో అందుబాటులో 47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు –కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతున్న యూరియా సరఫరా



జిల్లా కలెక్టర్లతో మొన్న జరిగిన వీడియోకాన్ఫరెన్స్లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా జరుగుతుంది. అదేవిధంగా మంత్రిగారి సూచన మేరకు జేడీఏ, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు.

## 'సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు'



సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లాలనుకునే తెలుగు ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న సంగతి తెలిసిందే. పండుగ సెలవుల కారణంగా అందరూ తమ సొంతిళ్లకు చేరుకోనున్నారు.

### ఉత్తరాఖండ్లోని అల్మోరాలో

# ఘోర ప్రమాదం

– లోయలో బస్సు ఏడుగురు మృతి
– పలువురికి తీవ్రగాయాలు



### సంక్రాంతికి వెళ్ళే వారికి ట్రాఫిక్

# ఇబ్బందులు ఉండొద్దు

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు యాక్షన్ ప్లాన్తో వెళ్లాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు పండుగ ముందు మూడు రోజులు, తర్వాత మూడు రోజులు అన్ని విభాగాలు అలెర్ట్ ఉండాలి సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



### ధ్రువ్ ఎన్‌జీ

# నింగిలోకి

భారత విమానయాన చరిత్రలో మరో మైలురాయి
జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు





# జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్ లో ఉండాల్సిందే

**- వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి**
**- కొత్త జోనల్ కమిషనర్లకు సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం**

జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్ లో ఉండాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించగా, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కొత్త జోనల్ కమిషరేట్లపై సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు కొత్త జోనల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేస్తు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసుకున్నామన్నారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని, పరిపాలనను పట్టాలెక్కించాలనేదే మా ఆలోచన అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని, కోర్ అర్బన్ రీజియన్ ను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. జోన్ ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే నని ఆదేశించారు. సిటీలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని నిర్ణయించామని, చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని తెలిపారు. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ వెహికిల్స్ ను తీసుకురావాలని నిర్ణయించామన్నారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామన్నారు. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నెలకు మూడు రోజులు శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు.. రోడ్లపై గుంతలు కనిపించొద్దు అని తెలిపారు. జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, ఆన్ లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

**ఐ- మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన**
**టీయూడబ్ల్యూజే సూచనలు పరిగణలోకి తీసుకుంటాం**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ**

జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవోలో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్కు సంబంధించి, జీవోలో గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి. యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి. గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు. జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

స్మార్ట్ గవర్నెన్స్ కు మారాలని అన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలని, నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. క్యూర్ ఏరియాలో విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని, దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని, ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్ కు వీలయినంత స్పీడ్ గా రెస్పాన్స్ అవ్వాలని అన్నారు. వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని సీఎం రేవంత్ అన్నారు.

# సంక్రాంతికి వెళ్ళే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండొద్దు

సంక్రాంతి పండుగ సమయంలో నేషనల్ హైవేలపై ముఖ్యంగా హైదరాబాద్ – విజయవాడ రహదారి పై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు. గతంలో ఎదురైనా ఇబ్బందులు ఈ సందర్భంగా చర్చించారు. ఏయే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయో ఆయా ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఎన్హెచ్ఎఐ రీజినల్ అధికారి శివ శంకర్, ఎంఓఆర్టీహెచ్ రీజినల్ అధికారి కృష్ణ ప్రసాద్, ఇంటెలిజెన్స్ ఎస్పీ జగదీశ్వర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ రఘు, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బి ఈ ఎన్సి లు జయభారతి, మోహన్ నాయక్, ఎస్. ఈ ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ – విజయవాడ హైవే పై జనవరి 8 నుండి వాహన రద్దీ ఎక్కువ ఉంటుంది. సంక్రాంతికి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారు. పోయినసారి ఎదురైనా అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రోజుకు సుమారు లక్ష వాహనాల ప్రయాణం సాగుతుంది.. దీనిపై అన్ని విభాగాల అధికారులు పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా సజావుగా వెళ్లేలా అదనపు బృందాలను మోహరించాలి. ముఖ్యమంత్రి గారు ఈ ట్రాఫిక్ అంశంపై సీరియస్ గా ఉన్నారు.. సంక్రాంతి పండుగ వేళ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా టోల్ ప్లాజాల వద్ద ఫ్రీ వే ఏర్పాటుకు కేంద్రానికి రిక్వెస్ట్ చేస్తాం.. పండుగ పూట లక్షలాది మంది ప్రయాణం చేస్తారు.. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలనేది మా ప్రభుత్వ ఆలోచన..కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గారికి ఇవాళ లేఖ రాశాను.. అవసరమైతే ఒకటి, రెండు రోజుల్లో నేను స్వయంగా వెళ్ళి కలుస్తా.. తప్పనిసరి ఐతే టోల్ ప్లాజాల వద్ద



నామినల్ పేమెంట్ చేయడానికి ఆర్ అండ్ బి సి ఉన్నది. జనవరిలో ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం జాతరకు వెళ్లే లక్షలాది భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరతా. టోల్ ప్లాజాల వద్ద ఫ్రీగా ఉంటే వాహనాలు ఆగవు.. ఎలాంటి అసౌకర్యం ఉండదు. పండుగ ముందు మూడు రోజులు, తర్వాత మూడు రోజులు అన్ని విభాగాలు అలెర్ట్ గా ఉండాలి. ఈ రోజుల్లో హెవీ వెహికల్స్ రహదారిపై ప్రయాణం చేయకుండా చూడాలి. ప్రత్యేక కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలి. 108 అంబులెన్స్ లు, మెడికల్ టీం లు, రెవెన్యూ, పోలీసు, ఆర్ అండ్ బి, అలెర్ట్ గా ఉండాలి. నేను స్వయంగా మోటార్ సైకిల్ మీద తిరుగుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తా. చౌటుప్పల్, నార్కట్ పల్లి, కట్టంగూరు, పెద్దకాపర్తి, గుండ్రంపల్లి, టేకుమట్ల వద్ద ఉన్న ఇబ్బందులు అధిగమించాలి. ఆయా జిల్లా కలెక్టర్ల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. రోడ్ ఎంక్రోచ్ మెంట్స్ వెంటనే తొలగించాలి. ఏమైనా ప్యాచ్ వర్క్స్ ఉంటే వాళ్లు వెంటనే పూర్తి చేయాలి. నేను రోడ్ మీద డ్యూటీలోనే ఉంటాను. అధికారులు అంతా డ్యూటీలోనే ఉంటూ ఈ సంక్రాంతికి ట్రాఫిక్ ఫ్రీ రోడ్లు లక్ష్యంగా పనిచేద్దాం." అని మంత్రి పేర్కొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో నలుగురు సీపీలు

**- హైదరాబాద్ సీపీగా సజ్జనార్ సైబరాబాద్ సిపిగా డాక్టర్ రమేష్**
**- ఫ్యూచర్ సిటీ సిపిగా సురేష్ బాబు**
**- మల్కాజ్ గిరి సిపిగా అవినాష్ మహంతి**

ప్రతిష్టాత్మక సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సిపిగా డాక్టర్ రమేష్ ను నియమించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇకపై జీహెచ్ఎంసీ పరిధిలో నలుగురు కమిషనర్లు శాంతి భద్రతలను పర్యవేక్షించనున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. 2017 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు భాగాలుగా విభజించి, ప్రతీ ప్రాంతానికి ఒక ప్రత్యేక వ్యూహం, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి అతి ముఖ్యమైన ఓఆర్ఆర్ లోపలి 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలుపుతూ చట్టపరమైన మార్పులు చేసింది. ఈ వ్యూహం ద్వారా ఈ ప్రాంతంలో ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంది. జీహెచ్ఎంసీ ప్రాంతాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్ వ్యవస్థీకరించారు. ఇదే విధంగా ఇతర శాఖలను పునర్ వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు మెరుగైన సేవలు, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగాంగా పోలీస్ వ్యవస్థను నాలుగు కమిషనరేట్లుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న మూడు కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరిస్తూ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్ గిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ, సెక్రటేరియట్, బేగంపేట, శంషాబాద్ ఎయిర్ పోర్టు, బుద్వేల్ హైకోర్టు లాంటి కీలక ప్రాంతాలను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి తీసుకొచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ ప్రాంతాలు గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ, మాదాపూర్, రాయదుర్గం, పారిశ్రామిక ప్రాంతాలైన పటాన్ చెరు, జీనోమ్ వ్యాలీ, పురం, అమీన్ పూర్ తదితర ప్రాంతాలు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉండనున్నాయి. రాచకొండ కమిషనరేట్ ను పునర్ వ్యవస్థీకరించి మల్కాజ్ గిరి పేరుతో కొత్త కమిషనరేట్ ను ఏర్పాటు చేశారు. కీసర, శామీర్ పేట, కుత్బుల్లాపూర్, కొంపల్లి తదితర ప్రాంతాలు ఈ కమిషనరేట్ పరిధిలోకి వస్తాయి. ఇప్పటి వరకు రాచకొండ పరిధిలో ఉన్న భువనగిరిని ప్రత్యేక పోలీస్ యూనిట్ గా ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్పీని నియమించనున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ కోసం కొత్త కమిషనరేట్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణ యించింది. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, తదితర ప్రాంతాలు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి తీసుకు వచ్చారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు కమీషనరేట్లకు పోలీస్ కమిషనర్లను, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్పీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీపీల బదిలీలు : రాచకొండ కమిషనర్ సుధీర్ బాబును ఫ్యూచర్ సిటీ సీపీగా నియమించారు. సైబరాబాద్ సీపీగా ఉన్న అవినాష్ మహంతికి మల్కాజిగిరి సీపీ పోస్టింగ్ ఇచ్చారు. ఇక ఐజీ రమేష్ ను సైబరాబాద్ సీపీగా నియమించారు. యాదగిరి బోనగిరి డీసీపీ అక్షాంష్ యాదవ్ ను యాదాద్రి బోనగిరి జిల్లా ఎస్పీగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# యూరియా సరఫరా కొనసాగుతోంది రైతులు ఆందోళన చెందవద్దు

**రాష్ట్రంలో అందుబాటులో 47.68 లక్షల సంచుల యూరియా నిల్వలు**
**- కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతున్న యూరియా సరఫరా**



జిల్లా కలెక్టర్లతో మొన్న జరిగిన వీడియోకాన్ఫరెన్స్లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇచ్చిన ఆదేశాలనుసారం అన్ని జిల్లాలో ఆయా కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా జరుగుతుంది. అదేవిధంగా మంత్రిగారి సూచన మేరకు జేడీఏ,లను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన వ్యవసాయశాఖ డైరెక్టర్, వారు వారికి కేటాయించిన జిల్లాలలో పర్యటించి ప్రత్యక్షంగా యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. 65-2025-26 సీజన్ (అక్టోబర్ నుండి మార్చి వరకు)కు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నుండి అక్టోబర్ నెల నుండి ఇప్పటివరకు రాష్ట్రానికి 5.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికే 5.84 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు పేర్కొన్నారు. కేటాయించిన పరిమాణం కంటే 24 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగిందని తెలిపారు. 2025 - 26 సీజన్లో ఇప్పటివరకు రైతులు 3.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని, ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అంటే 47.68 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. "రబీ సీజన్కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన మేరకు యూరియా సమయానుకూలంగా రాష్ట్రానికి చేరుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని, భయాందోళనకు గురయి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన మేరకే రైతులు వినియోగించుకోవాలి అని మంత్రి కోరారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా యూరియా నిల్వల వివరాలను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, అన్ని జిల్లాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను క్రమబద్ధంగా నిర్వహిస్తోందని, రబీ సీజన్ మొత్తం యూరియా కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు,

# నూతన ఉత్తేజం.. సరికొత్త ఆశయం: నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**- మార్పు క్యాలెండర్‌లోనే కాదు.. మన ఆలోచనల్లో రావాలి:**
**- దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్.**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
కాలచక్రంలో మరో ఏడాది కనుమరుగైంది. తీపి జ్ఞాపకాలను, కొన్ని చేదు అనుభవాలను మిగిల్చిన గతానికి వీడ్కోలు పలుకుతూ, సరికొత్త ఆశలతో 2026వ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతున్నామని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, జర్నలిస్ట్ మిత్రులకు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**మార్పుకు మారుపేరు కొత్త ఏడాది:**
ప్రతి ఏటా క్యాలెండర్ మారినట్టే, మన ఆలోచనా దృక్పథంలో కూడా మార్పు రావాలని ఆమె ఆకాంక్షించారు. గడిచిన కాలంలో చేసిన పొరపాట్ల నుండి పాఠాలు నేర్చుకుని, మరింత పరిణతితో ముందుకు సాగడమే నిజమైన నూతన సంవత్సర వేడుక అని ఆమె అభిప్రాయపడ్డారు.

**ఆచరణాత్మక లక్ష్యాలే విజయసోపానాలు:**
కొత్త ఏడాదిలో తీసుకునే సంకల్పాలు కేవలం మొదటి వారానికే పరిమితం కాకుండా, ఏడాది పొడవునా కొనసాగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొన్ని కీలక సూచనలు చేశారు:
- ఆరోగ్యం: "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తిని పాటిస్తూ రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి.
- నైపుణ్యం: నిరంతరం నేర్చుకోవాలనే తపనతో ప్రతి నెలా ఒక కొత్త విషయాన్ని లేదా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి.
- సమయ పాలన: సోషల్ మీడియాకు ఇచ్చే సమయాన్ని తగ్గించి, విలువైన కాలాన్ని కుటుంబ సభ్యులతో గడపడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.
- సామాజిక స్పృహ: మనకున్న దానితో తృప్తి చెందుతూ, తోటి వారికి సహాయం చేసే కృతజ్ఞతా భావాన్ని అలవర్చుకోవాలి....

**ముగింపు:**
జీవితం అనేది ఒక తెల్లటి కాగితం లాంటిదని, అందులో ఏం రాసుకోవాలో నిర?యించుకోవాల్సింది మనమేనని అన్నమ్మ నవజీవన్ అన్నారు. పాత బాధలను వదిలేసి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ప్రజలందరి లక్ష్యాలు నెరవేరి, ఇల్లు సుఖశాంతులతో విరాజిల్లాలని ఆమె మనసూర్తిగా కోరుకున్నారు.

# నలుగురికి పునర్జన్మనిచ్చిన హెడ్ కానిస్టేబుల్ నరేందర్.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పొన్నమల్ల నరేందర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను, చికిత్స వైద్యులు డిసెంబర్ 29న 'బ్రెయిన్ డెడ్' గా ప్రకటించారు.మరణించిన సహోద్యోగికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూనే, సిద్దిపేట పోలీసులు పౌరులందరినీ మరియు తోటి సిబ్బందిని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సేఫ్టీ హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలని కోరుతున్నాము. ఆయన భార్య పొన్నమల్ల రుక్మిణి తన భర్త అవయవాలను దానం చేసేందుకు సాహసోపేత నిర?యం తీసుకున్నారు. నరేందర్ నుండి సేకరించిన రెండు కిడ్నీలు, కాలేయం మరియు గుండెను నలుగురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు అమర్చి వారికి పునర్జన్మ ప్రసాదించారు.ఈ నిర?యం తీసుకున్న నరేందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీరంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. 1 నడింపల్లి వెంకట రామకృష? రాజు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రైపోల్ పోలీస్ స్టేషన్ , ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. 2 కాసుల ఉమా రెడ్డి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గజ్వేల్ పోలీస్ స్టేషన్,ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేటలో పనిచేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీరంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీరకాంగా విధులు



నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ రామకృష?, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నూతన సర్పంచ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్31 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**



నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమాలకు గ్రామ నూతన సర్పంచ్ పోతుల రమేష్, శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా గ్రామంలో వివిధ ప్రాంతాల్లో, కూడళ్లలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలను శుభ్రం చేశారు మురికి కాల్వలను శుభ్రం చేయించారు గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పోతుల రమేష్ తెలిపారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు గ్రామానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలతో మమేకమై వారి సూచనలు సలహాలతో ముందుకెళ్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ యువకులు పోతుల మల్లేశం ,ఎల్లేష్ ,ఆంజనేయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలపై ఆర్డీఓను కలిసిన నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 31 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాధాబాయిని కలిసి మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. నిర్వాసితుల పునరావాసం ప్యాకేజీ, నష్టపరిహారం, మౌళిక సదుపాయాల కల్పనలో జాప్యంపై ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్టీఓ రాధాబాయి తక్షణమే స్పందిస్తూ, మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నీలోజిపల్లి ప్రజలందరికీ నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు

**- గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమ్న**
**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నేత అనుముల భాస్కర్**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 31 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్ నూతన ఆంగ్ల సంవత్సరం-2026 సందర్భంగా యువతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం యువత జీవితాల్లో కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలతో ముందుకు సాగే అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. యువత విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేయాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రతి యువకుడి జీవితంలో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన నీలోజిపల్లి గ్రామస్థులు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 31 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యాన్ని గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిడ్ మానేరు సమస్యలు, నీలోజిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం, ఓపెన్ జిమ్ నిర్మాణానికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీల మేరకు రూ.5,04,000 మంజూరు, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, భూమి పట్టాల మంజూరు వంటి విషయాలపై చర్చించారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పనిచేస్తానని, పార్టీలకు అతీతంగా అందరికీ సహాయం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

# గంభీరావుపేట మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి

**మేకార్తి దినపత్రికడిసెంబర్ 31 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మండలంమండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకొని మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుని గా లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానుమీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన గ్రామాలలోఎటువంటి సమస్య వచ్చినా నేను ముందుంటానని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోక బాబు మల్లారెడ్డిపేట క్యాషియర్ గౌర్రె శ్రీకాంత్ నర్మల సెక్రెటరీ రామచంద్ర రెడ్డి లింగాపూర్ మరియు వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు

# స్వర్గం మల్లేశం మృతి పట్ల నివాళులర్పించిన ప్రముఖులు.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన బీడీ టేకేదార్ స్వర్గం మల్లేశం (60) మంగళవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బుధవారం రాజకీయ పార్టీల ప్రముఖులు, జర్నలిస్టులు, పద్మశాలి సంఘం నాయకులు పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి, రాంపూర్ సర్పంచ్ శెట్టె కొమురయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, ప్రముఖులు జర్నలిస్టులు తుంగ పవన్ కుమార్, అందే అశోక్, అందే నాని బాబు, అనుముల నర్సిరెడ్డి, పల్లె కనకయ్య, జంబుల వెంకట్ రెడ్డి, నర్సింగరావు, బాలరాజు,హైమద్, అంజయ్య,భాస్కర్,శేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.

**- టెట్ రాసే ఇన్ సర్వీస్ టీచర్లకు ఓడి సౌకర్యం కల్పించాలి.**
**- చేర్యాల టిపిటిఎఫ్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




చేర్యాల మండల విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈఓ బి నరేందర్ చేతుల మీదుగా టి పి టి ఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ గావించడం జరిగింది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ చేర్యాల మండల నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులన్నింటినీ వెంటనే చెల్లించాలనీ, అదేవిధంగా టెట్ రాసే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఓడి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుంచనకోట ప్రధానోపాధ్యాయులు మురళీకృష?, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రామ్ రెడ్డి, చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు గదరాజు నర్సింలు, చదరపల్లి నరేష్ మరియు సీనియర్ ఉపాధ్యాయులు పాశికంటి వెంకటరమణ, కొండల్ రెడ్డి, గోవిందరాజు, నరహరి, శ్రీనివాస్ రెడ్డి, శశిధర్, పోచయ్య, మరియు విశ్రాంత ఉపాధ్యాయులు ఎ. సుధాకర్, జి. బాపు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదురుపాక గ్రామ సమస్యల పరిష్కారానికి మంత్రి బండి సంజయ్ కుమార్ కు విన్నపం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 31 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



బోయినపల్లి కొదురుపాక సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు మరియు యువకులు భారత హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. సర్పంచ్‌ను బండి సంజయ్ సన్మానించారు.ఆ తర్వాత, గ్రామ అభివృద్ధి, సమస్యలు, సీసీ కెమెరాలు, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, బోర్లు, ఓపెన్ జిమ్‌లపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్నాళదాసు భాస్కర్, నాగుల రవివర్మ, బండి శ్రీను, సంజీవరావు, నాగుల వంశీ,సత్యనారాయణరావు, సందుల దేవయ్య, నాగుల నాగరాజు, తిరుపతి, దేవరాజు, సూరత్ శ్రీను, సారాంపల్లి రాజు, కొండల్ రాజు, అంజయ్య, బలాగోని శ్రీను, అనిల్, సట్ట తిరుపతిలు పాల్గొన్నారు.

# రైతుల కోసం వేసిన రోడ్డుపై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు , దుష్ప్రచారం

**- అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు**

**- వాస్తవాలను జిల్లా అధికారులకు తెలియజేశాం తప్పుడు ఫిర్యాదు ను అనిల్ వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**- డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నగునూరు రైతులు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31

నగునూరు గ్రామంలో రైతుల రవాణా,రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే, ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని , రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి, దుష్ప్రచారం చేయడం సరికాదని , అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి, అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరు రైతులు మీడియాతో మాట్లాడారు. కొలగని అనిల్ తన రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైతుల మేలు కోసం రహదారి నిర్మాణం చేస్తే కాంగ్రెస్ నేత అనిల్ హర్షించాల్సింది పోయి మాజీ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ రహదారి చుట్టుపక్కల ఉన్న రైతుల ప్రయోజనాలను కోలగని అనిల్ గుర్తించకుండా , కేవలం మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ లక్ష్యంగా తప్పుడు ఫిర్యాదు చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. నగునూరు రైతుల కు అన్ని విధాల ఉపయోగపడే రహదారి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసిన కొలగని అనిల్ వెంటనే ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కలెక్టరు కలిసిన రైతులు పెంచాలా సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం, వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి, మూల కృష్ణ రెడ్డి, యాస్వాడ జగదీష్, ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్, మురహరి రావు, అలుస సత్యం, రవి, మల్లయ్య తదితర రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలపై పోలీసుల హెచ్చరిక.

**-ఎల్.శ్రీను, సీఐ, చేర్యాల**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సోషల్ మీడియా వేదికగా ఎవరైనా సరే ఇతరులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలన్నారు. వ్యక్తిగత జీవితాలపై దాడులు, అభ్యంతరకర పోస్టులు, ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ చట్టాలు, ఐటీ యాక్ట్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడే అంశాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మకుండా, అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేయకూడదు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

# మినీ నుంచి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా అప్డేడ్ ఉత్తర్వుల

**నందిగామ కాకాని నగర్‌లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ శిశు అభివృద్ధి పథక అధికారి ఆధ్వర్యంలో అమలవుతున్న సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీస్)లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్న పలువురు కార్యకర్తలు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా అప్గ్రేడ్ అయ్యారు ఈ సందర్భంగా నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో అప్గ్రేడ్ ఉత్తర్వులను కూటమి నేతలు మరియు శాఖ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యకర్తలకు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు మహిళా శిశు సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం చేపడుతున్న ఈ అప్గ్రేడ్ ప్రక్రియ అభినందనీయమని తెలిపారు గ్రామీణ స్థాయిలో తల్లి%-%శిశు ఆరోగ్యం పోషణ విద్యా అవగాహనలో అంగన్వాడీ కార్యకర్తల కృషి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు కూటమి ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం సంక్షేమ చర్యలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం వంద్రికల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ నిల్వ ఉంచిన కోడిగుడ్ల నాణ్యత, భద్రతా ప్రమాణాల పై వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం అంగన్వాడి కేంద్రానికి హాజరైన చిన్నారులతో కలిసి రైమ్స్ పాడిస్తూ, వారి విద్యా ప్రమాణాలు, అభివృద్ధి స్థితిగతులపై ఆరా తీశారు. చిన్నారులతో మమేకమై వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పోషకాహారం నాణ్యంగా ఉండాలని, పిల్లల శారీరక-మానసిక అభివృద్ధికి ఉపయుక్తంగా కార్యకలాపాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా, కిటికీలు, తలుపులు దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయని గుర్తించిన ఆయన, వాటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిన్నారుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలు సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైన నిధులు సమకూర్చి, మరమ్మత్తుల పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట డి డబ్ల్యు ప్రమీల, తహసిల్దార్ రేణుక, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, డి.ఆర్.డి.ఓ. సురేందర్, తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

**- నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ




సిద్దిపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తిని బుధవారం గౌరవ కోర్టులో హాజరుపరుచగా , కోర్టు తీర్పు వెల్లడించింది.

**నిందితుడికి జైలు శిక్ష:**

వడ్లూరి బాబు అనే వ్యక్తి గతంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. అప్పట్లో కోర్టు విధించిన చలానాను చెల్లించకపోవడమే కాకుండా, మళ్ళీ రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం అతనికి 5 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

ఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, చలానాలు సకాలంలో చెల్లించాలని సూచించారు.

# ముస్తఫా నగర్ లో ఉర్సు ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ లో ఉన్నటువంటి మీరా శేఖాద్రిహలైదర్గా ఉత్సవాల భాగంగా ఈరోజు ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం వారి బ్రదర్స్ ఇంటి నుండి గ్రంథం పూలు వాటిని గ్రామంలో ఊరేగింపుతో దర్గా వరకు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు 1-1-2026 రోజున ఉర్సు ఉత్సవాల భాగంగా కరీంనగర్ కామారెడ్డి సిరిసిల్ల సిద్దిపేట నిజామాబాద్ మెదక్ హైదరాబాద్ పరిసరాల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు అనంతరం దాతల సహకారంతో నిర్వాకులు పూజారి అబ్దుల్ రహీం వారి సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు

# ఉర్దూ భాషను వృద్ధిలోకి తీసువచ్చింది సీఎం చంద్రబాబు ఒక్కడే ఎంపీ కేశినేని శివనాథ్

**- సరూర్-ఎ.ఉర్దూ మహెూత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ భాషను వృద్ధిలోకి తీసుకువచ్చిన ఒకే ఒక్క నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు తమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ స్వర్ణత్సోవ వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు ఉర్దూ అకాడమీ చైర్మన్ గా ముహమ్మద్ ఫారూక్ షిబ్లీ స్వాగతం పలికారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండి.ఫరూక్ ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ బోడే ప్రసాద్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణలతో పాటు తదితర ప్రముఖులు పాల్గొన్నారు ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం ఉర్దూ భాష కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు అనంతరం తమ్మలపల్లి ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ స్వర్ణత్సోవ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ ముహమ్మద్ ఫారూక్ షిబ్లీ ను అభినందించారు దేశంలోనే ప్రప్రథమంగా ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కూడా ఉర్దూ అకాడమీ ఎంతో తోడ్పాడు అందించి వృద్దిలోకి తీసుకురావటం జరిగిందన్నారు తెలుగు దేశం పార్టీ మైనార్టీల అభివృద్ధి సంక్షేమం తో పాటు ఉర్దూ భాషను కూడా వృద్దిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తోందన్నారు విభజిత ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూల్ లో 175 ఎకరాలు ఇచ్చి ఉర్దూ యూనివర్శిటీ స్థాపిస్తే గత ప్రభుత్వం ఉర్దూ యూనివర్శిటీకి ఒక రూపాయి కూడా ఖర్చుపెట్టలేదంటూ మండిపడ్డారు నారా చంద్రబాబు నాయుడు సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉర్దూ భాషను అభివృద్ధి చేసేందుకు ఉర్దూ అకాడమీ చైర్మన్ గా ముహమ్మద్ ఫారూక్ షిబ్లీ నియమించటం జరిగిందన్నారు చైర్మన్ గా షిబ్లీ నెలరోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు కర్నూల్ లో కూడా ఉర్దూ యూనివర్శిటీ ప్రారంభోత్సవం వుంటుందని తెలిపారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

- ముక్కోటి ఏకాదశి రోజున
- ఉత్తరద్వార దర్శనం!
- ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే కలిగే పుణ్య ఫలం ఏమిటి?




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
అనంతమైన పుణ్యఫలం అని చెప్పుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించేటటువంటి వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైనటువంటి భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్భాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తర దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము అంటారు దానిని. అది దీనికి వ్యతిరేకంగా తిరుగుతూ ఉంటుంది. ఈ విశ్వము దక్షిణం వైపునుంచి ఉత్తరం వైపుకు తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపునుంచి దక్షిణానికి తిరుగుతుంది. "ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం" మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి - ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమిమీద అంటిపెట్టుకొని ఉన్నాం దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు. ఈరోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. అనేటటువంటి రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాలవైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది? - ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉన్నది. సర్వం శ్రీకృష్ణార్పణమస్తు లోకా సమస్తా సుఖినోభవన్తు!

# అసైన్డ్ భూముల కొనుగోలులో కౌన్సిలర్ భర్త అక్రమాలు

- డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని బాధితుడి పిర్యాదు
- జిల్లా కలెక్టర్‌కు స్పందించారూ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు రోజు రోజు కు పెరుగుతున్నాయి. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కౌన్సిలర్ భర్త తులసిరాం అసైన్డ్ భూముల కొనుగోలు విషయంలో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు నిత్య సత్యంగా వెలువడుతున్నాయి. వివరాల్లో కి వెళ్ళితే బాధితుడు మామిడి పల్లి నారాయణ సోమవారం జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు నారాయణ తండ్రి హనుమయ్య మాట్లాడుతూ సర్వే నంబర్లు 155, 152లో మొత్తం 1 ఎకరం 20 గుంటల అసైన్డ్ భూమి తనకు ఉందని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించిన ఎన్‌ఓసీ ఇప్పించి కొనుగోలు చేస్తామని కౌన్సిలర్ భర్త తులసిరాం నారాయణను సంప్రదించించారు. ఆది అసైన్డ్ భూమి విక్రయం ఎలా సాధ్యమని నారాయణ ప్రశ్నించగా, రెవెన్యూ అధికారుల అండదండలు తమకు ఉన్నాయని చెప్పి నమ్మబలికారు. ప్రభుత్వం సంబంధించిన విషయాలు నేను చూసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల కు ఎన్ ఓ సి కల్పించటంలో మా ప్రభుత్వం ఉంది ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆది నేను చూసుకుంటానని తెలిపారు. ఆ అసైన్డ్ భూమికి ఓ క ఎకరం ఇరువై గంటలకు రూ.1 కోటి 50 లక్షలు చెల్లిస్తామని హామీనిచ్చారు. భూమికి సంబంధించిన అన్ని వ్యవహారాలు తామే చూసుకుంటామని చెప్పి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితుడు మామిడి పల్లి నారాయణ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే డబ్బులు చెల్లిస్తామని చెప్పినప్పటికీ, నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వాపోయారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు కోరారు. సంగారెడ్డి మున్సిపాలిటీ శారవేగంగా అభివృద్ధి చెందటం తో ప్రభుత్వ అసైన్డ్ భూముల పై రాజకీయ పార్టీ ల కౌన్సిలర్ తులజ్జరామ్ కన్ను పడింది. ఇప్పటికే





అనేక అసైన్డ్ భూముల్లో ఇండ్లు విల్లాలు కట్టడం జరుగు తుందని నమ్మించారు. ఈ భూముల వ్యవహారంలో అక్రమ లావాదేవీలు జరిగాయా? ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర ఏమిటన్న అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా రంగనాథుడికి భక్తుల మొక్కులు.. దర్శనం

- అందోల్ నియోజకవర్గం లోని వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి
- ఆందోల్ మండలంలోని కిచ్చనపల్లి అల్లాదుర్గం మండలంలోని గడ్డి పెద్దాపూర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని సంతరించుకొని అందోల్ మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అందోల్ గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి దేవాలయంలో స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు దర్శనానికై క్యూ లైన్ లో వేచి ఉన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఆరేటి అరుణ-సుదర్శన్ రెడ్డి,ఆరేటి స్వప్న-సురేందర్ రెడ్డి దంపతులు తులసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట తులసి మొక్క ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తులసి మొక్క సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని అనేకమైనటువంటి ఔషధ గుణాలను కలిగి ఉందని ప్రతి ఇంటా తులసి మొక్క నాటాడం ద్వారా అష్టైశ్వర్యాలు పొంది ఆరోగ్యంతో జీవిస్తారనే సదుద్దేశంతో తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. అనంతరం ఆలయ పూజారి శ్యామనాథ్ శర్మ మాట్లాడుతూ.. దేశంలోని ఉత్తర ద్వార దర్శనం అంటే ఎంతో పుణ్యఫలం అని ఆయన అన్నారు. ఈ ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే జన్మ ధన్యమవుతుందని.. 3000 కోట్ల మంది దేవతలు ఆశీస్సులు మనపై ఉంటాయని మనం చేసిన తప్పులు.. మనం మొక్కిన కోరికలు నెరవేడుతాయని అయినా అన్నారు. ఈరోజు ప్రత్యేకంగా శ్రీ మహా విష్ణుమూర్తి కి ఉత్తర ద్వారం ద్వార దర్శనం చేసుకుని కోరిన కోరికలు మోక్కుతే అవి తీరుతాయని ఆయన అన్నారు.

# సిర్ పూర్ నుంచి ఇసుక అక్రమ రవాణా: పట్టించుకోని అధికారులు



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
డోంగ్లి మండలం సిర్ పూర్ మంజీర నది నుంచి రాత్రి సమయంలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారు. కొందరు వ్యాపారులు ఇసుక దందాకు తెరలేపారు. రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు మండల స్థాయి అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. హసన్ టాక్లి నుంచి రాత్రి వేళల్లో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ల వీడియో, పోటోలను స్థానికులు తీసి మన జుక్కల్ న్యూస్ కు పంపించారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగాల భర్తీలో మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు స్పీడ్ పెంచింది

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
ఇటీవలే 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసిన బోర్డు, తాజాగా స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల ఫస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరి వివరాలను మంగళవారం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అభ్యర్థి అకాడమిక్ క్వాలిఫికేషన్‌లో సాధించిన మార్కులు, వెయిటేజీ ద్వారా సాధించిన మార్కులు, వారి స్థానికతకు సంబంధించిన అంశాలు సహా అన్ని వివరాలను వెబ్‌సైట్‌లో (http://mhsrb.telangana.gov.in) అందుబాటులో ఉంచామని, వీటిపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని బోర్డు కోరింది. అభ్యంతరాలను జనవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల నమోదు చేయాలని సూచించింది. అభ్యంతరాలను అభ్యర్థి లాగిన్ ద్వారా మాత్రమే నమోదు చేయాలని, ఆఫ్‌లైన్‌లో పంపించిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. మల్టీ జోన్- పరిధిలో ఎటువంటి పోస్టులు నోటిఫై చేయనందున, ఆ జోన్‌కు చెందిన అభ్యర్థులను పోస్టుల కోసం పరిగణలోకి తీసుకోవడం లేదని బోర్డు స్పష్టం చేసింది.




# సంగారెడ్డి జిల్లా ఎస్పీ వార్నింగ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
ఈనెల 31 సాయంత్రం తర్వాత ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడితే జైలుకు పంపిస్తామని ఎస్పీ పరితోష్ పంకజ్ మంగళవారం హెచ్చరించారు. కొత్త సంవత్సరం పేరుతో ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. నూతన సంవత్సరం వేడుకలకు డీజేలు, అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టం వినిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



# వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయాలను సందర్శించిన మాద్రి పృథ్వీరాజ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త సీసాల రాజు గారి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొన్నారు. అలాగే పటాన్‌చెరు ఆల్విన్ కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొని దేవాదేవుడిని



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాద్రి పృథ్వీరాజ్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ గారు, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు. అనంతరం పటాన్‌చెరు శాంతినగర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సాయి గణేష్ గారి అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని, శబరి కొండ యాత్ర భక్తిశ్రద్ధలతో, సాగాలని ఆకాంక్షించారు.

# పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించాలి

- ఉమ్మడి మెదక్ పశు గుణాభివృద్ధి ఈవో ప్రభాకర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31**
ఆందోల్ మండలంలోని కోడెకల్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభి వృద్ధి సంస్థ అద్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స , సాధారణ చికిత్సలు, లేగ దూడలకు,



మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డా. ప్రభాకర్ ,పశుసంవర్ధక ఆందోల్ మండల పశువైద్యాదికారి డా.విహారిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. పశువులకు సకాలంలో ఎద గుర్తించి లింగ నిర్ధారణ ఎద సూదులు వేయించడం వలన 90% ఆడ దూడలు పుట్టడం జరుగుతుంది. దీని వలన రైతుకు లాభదాయకంగా ఉంటుంది అని అన్నారు. అలాగే పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించాలని అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదవ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ అర్జునయ్య,గోపాల మిత్రలు, %ఖ =% ప్రభు,నాగరాజు,సబార్డినెట్ ప్రతాప్, రైతులు రవీందర్ రెడ్డి, మల్లేశం, మహేష్, బీరప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దంపతులు మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వైకుంఠ పురం శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవలో భక్తులతో కలసి పాల్గొన్నారు. దేవాలయం అభివృద్ధికి, రాజగోపురం నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.



# సింగూర్లో ఉత్తర ద్వార దర్శనం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
సింగూర్ కల్యాణ సుందర వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచే ఉత్తర ద్వారం గుండా స్వామివారి నిజరూప దర్శనం కల్పించడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ వర్గాలు కోరాయి.



# వైకుంఠ ఏకాదశి.. వన దుర్గామాతకు ప్రత్యేక పూజలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాతకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం వేకువజామున ఆలయ అర్చకులు అమ్మవారికి మంజీరా నదీజలాలతో అభిషేకం చేసి పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి సహస్రనామార్చన, కుంకుమార్చన పూజల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి వన దుర్గమ్మను దర్శించుకుంటున్నారు.



# వాటర్ ట్యాంక్లో పడి బాలుడి మృతి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31




వాటర్ ట్యాంకులో ప్రమాదవశాత్తు ఓ బాలుడు పడి మృతిచెందిన ఘటన సంగారెడ్డి జిల్లా కంగ్ట మండలం సర్దార్ తండాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. తండాకు చెందిన రకియా సంతోష్ దంపతుల కుమారుడు శ్యాంసుందర్ (5) సోమవారం సాయంత్రం బడి వదలగానే ఆడుకుంటూ పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ వైపు వెళ్లి పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు ట్యాంకులో పడి మృతిచెందాడు. ఈ ఘటన తండాలో విషాదం నింపింది. తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# ఎలుకుర్తి హవేలీలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహణ

**– సీఐ ఏసీపీ ప్రత్యేక హాజరు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేక పూజలు,




అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమచారి మాట్లాడుతూ, స్వయంభువుగా వెలసిన ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటే శుభఫలితాలు కలుగుతాయని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సీఐ, ఏసీపీ ప్రత్యేకంగా హాజరై స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అలాగే అర్చకులు సతీష్ చారి, రాజు చారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బొమ్మినేని నారాయణరెడ్డి, నూతన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

**– పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా వినియోగించాలన్నారు. పి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎంఈఓలు వ్యక్తిగతంగా పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎంఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ్‌మాస్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేర కు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేసిన వెహికల్ ఇన్స్పెక్టర్..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
జిల్లాలో ఆటో రిక్షాలు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాపత్రిక ప్రకటన. తేది:30.12.2025 జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేర కు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో తనిఖీలు





నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, పిట్లం, తాడ్వాయి, కామారెడ్డి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి, సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన వాహనాలలో ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని అలాగే రహదారి భద్రతా నియమాలు పాటించేలా రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, పిట్లం, తాడ్వాయి, కామారెడ్డి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి, సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన వాహనాలలో ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని అలాగే రహదారి భద్రతా నియమాలు పాటించేలా రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

**–మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు



సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

- పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31

పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు.పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు.వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు.పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా వినియోగించాలన్నారుపి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎంఈఓలు వ్యక్తిగతంగా



పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు.కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎంఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకో వచ్చన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ్‌మాస్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

- ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలి
- జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ పిలుపు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్పుతో పాటు బిల్లులో చేసిన మార్పులు ప్రజా వ్యతిరేకమని జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ఈ మార్పులు గ్రామీణ పేదల హక్కులను హరించే విధంగా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక యువత, పేదలు గ్రామాలను విడిచి పట్టణ బస్తీలకు వలసలు వెళ్లే పరిస్థితులు గతంలో ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులను అరికట్టాలనే ఉద్దేశంతో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం గ్రామీణ పేదలకు వజ్రంలాంటి సంక్షేమ పథకమై నిలిచిందని చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణం, అభివృద్ధిలో అనేక మహెూన్నత కార్యక్రమాలను అమలు చేసిందని సాయిలి ప్రభాకర్ తెలిపారు. అయితే బీజేపీ ప్రభుత్వం గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీల పేర్లు, వారసత్వాన్ని చెరిపివేయాలనే దురుద్దేశంతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని, ప్రజల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులన్నీ ఐక్యంగా ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

పరకాలలో ఘనంగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31




పరకాల పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ స్వతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను ప్రతిబింబించే ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ా% 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో 'చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు' నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. గత 55 ఏళ్లుగా దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమానికి ఎస్ఎఫ్ఐ నాయకత్వం వహిస్తూ, విద్యారంగంలో అనేక విజయాలు సాధించి, కీలక మార్పులకు దోహదపడిందన్నారు. ఈ ఉద్యమ ప్రయాణంలో ఎందరో విద్యార్థులు అమరులయ్యారని తెలిపారు. నేటికీ విద్యారంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని విమర్శించిన ఆయన, ప్రభుత్వాలు వెంటనే మేల్కొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ఆధునీకరణ చేపట్టినప్పుడే విద్యా వ్యవస్థ గాడిలో పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ఆదివాసీ 'తోటి' తెగకు సముచిత స్థానం కల్పించాలి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతరలో పివిటిజిలో భాగమైన ఆదిమ తెగ లి'తోటి'లికి సముచిత ప్రతినిధిత్వం కల్పించాలని ఆదివాసీ 'తోటి' తెగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు డిమాండ్ చేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క నేతృత్వంలో మేడారం సమ్మక్క%-%సారలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠాపన జరగడం చిరస్మరణీయమని ఆయన ప్రశంసించారు. శిలాస్తంభాలపై ఆదివాసీ జీవన విధానాన్ని ప్రతిబింబించే శిల్పకళ చెక్కించడం ఆదివాసీలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు ఆదివాసీ సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, మేడారం జాతరలో 'తోటి' తెగకు టెండర్ విధానం లేకుండా ప్రత్యేకంగా షాపులు కేటాయించాలని, అలాగే మేడారం ట్రస్ట్ బోర్డులో రెండు డైరెక్టర్ పదవులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోయ, నాయకపోడు తెగలతో పోలిస్తే జనాభా తక్కువగా ఉన్న 'తోటి' తెగ సంస్కృతి%-%సంప్రదాయాలను గౌరవించి, ఆదివాసీ కుటుంబంలో సమాన న్యాయం జరగాలని ఆయన అన్నారు. గతంలో తుడుందెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు సోమ రామ్మూర్తి నాయకత్వంలో కొంత మేరకు అవకాశాలు కల్పించినప్పటికీ, ఆర్థిక బలహీనత కారణంగా 'తోటి' తెగ వాటిని పూర్తిగా వినియోగించుకోలేకపోయిందని పేర్కొన్నారు. అలాగే గిరిజనేతరులకు మేడారం జాతర ట్రస్ట్ బోర్డులో పదవులు కేటాయించడంపై పునఃపరిశీలన చేసి, జాతి శ్రేయస్సు దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సీతక్క నాయకత్వంలో మేడారం జాతర మరింత వైభవంగా, జయప్రదంగా నిర్వహించాలని ఆదివాసీ సమాజం మొత్తం ఆకాంక్షిస్తోందని కొడప రఘు తెలిపారు.

# ముక్కోటి దేవుడి దర్శనం.. భక్తుడి మొక్కల పంపిణీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని సంతరించుకొని అందోల్ మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.అందోల్ గ్రామంలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి దేవాలయంలో స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు దర్శనానికై క్యూ లైన్ లో వేచి ఉన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అక్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఆరేటి అరుణ-సుదర్శన్ రెడ్డి, ఆరేటి స్వప్న-సురేందర్ రెడ్డి దంపతులు తులసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంట తులసి మొక్క ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తులసి మొక్క సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని అనేకమైనటువంటి ఔషధ గుణాలను కలిగి ఉందని ప్రతి ఇంటా తులసి మొక్క నాటాడం ద్వారా అష్టైశ్వర్యాలు పొంది ఆరోగ్యంతో జీవిస్తారనే సదుద్దేశంతో తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు.






# పోచారం నుండి జోగిపేట్ వెళ్తున్న బస్సు కు పెను ప్రమాదం తప్పింది.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31


నర్సింలు రిపోర్టర్.పోచారం నుండి జోగిపేట్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సుఏడు గంటల 25 నిమిషాలకు బస్వాపూర్ ముదిమాణిక్యం మధ్యలో ఉన్న చెరువు కట్ట . కాడ. కరెంటు వైర్లు తెగి పడడంతో. డ్రైవర్ కరెంటు వైర్లను గమనించి. బస్సును కొద్ది దూరంలోనే ఆపుకున్నాడు. ఒకవేళ చూడనిచో ఈరోజు 20 మంది ప్రయాణికులు వారి ప్రాణాలు పోతుం డే.బస్సులో ఉన్న డ్రైవర్ అండ్ కండక్టర్ 20 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఒకవేళ డ్రైవర్ చూడనిచో 20 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతుం డే..బస్సు డ్రైవర్ జనార్ధన్ వైర్లను గమనించి కొద్ది దూరంలోనే బస్సును ఆపి. బస్సులో ఉన్న 20 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన బస్సు డ్రైవర్ జనార్ధన్. ఒకవేళ చూడనిచో 20 మంది ప్రాణాలు ఈరోజు గాల్లో కలిసిపోతుం డే. ఇంతకైనా డ్రైవర్ కు ప్రయాణికులు వారి ప్రాణాలను కాపాడినందుకు బస్సు డ్రైవర్ జనార్ధన్ కు మరియు కండక్టర్ అనిల్ ఇద్దరు కలిసి బస్సు ఆపి బయటకు వచ్చి వైర్లను చూసి కరెంటు వారికి ఇంటిమేషన్ ఇచ్చారు. తర్వాత బస్సు జోగిపేట్ కు వెళ్ళింది మా ప్రాణాలు కాపాడినందుకు డ్రైవర్ జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు



# చట్నీలో వెంట్రుక..ఆరోమా హెూటల్ నిర్లక్ష్యం బయటపడింది

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31

సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ లోని ఆరోమా టిఫిన్స్ హెూటల్‌లో వినియోగదారునికి అందించిన చట్నీలో వెంట్రుక కనిపించడం కలకలం రేపింది. టిఫిన్ చేస్తున్న సమయంలో చట్నీలో వెంట్రుక కనిపించడంతో వినియోగదారుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆహార భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపిస్తూ హెూటల్ సిబ్బందిని ప్రశ్నించాడు. తాము డబ్బులు చెల్లించి భోజనం చేస్తున్నప్పటికీ, ఇలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో ఆహారం అందించడం తగదని హెూటల్ సిబ్బందిని నిలదీశాడు.ఈ ఘటన హెూటల్‌లో ఆహార భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఆరోపణలకు దారితీసింది. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటన జరిగిందని వినియోగదారులు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా, సంబంధిత అధికారులు హెూటళ్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై కఠిన తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లోకల్ టైమ్స్ న్యూస్



# గంభీరావుపేటలో వైకుంఠ ఏకాదశి వేడుకలు..

- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు గోవింద గోవింద నామ స్వరాలతో ఆలయాలు మారుమోగాయి అర్ధరాత్రి నుంచి ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి మండల కేంద్రంలో శ్రీ సీతారాముల స్వామి ఆలయంతో పాటు శివాలయాలు గ్రామాల్లో ఉన్న అన్ని ఆలయాలు అర్ధరాత్రి 12 గంటల తర్వాత వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి అనంతరం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అర్చనలు పూజలు ప్రారంభించి వేకువజామన భక్తులు నాలుగు గంటల నుండి ఆలయాలలో సందడి మొదలైంది చిన్నపిల్లలు చలిని లెక్కచేయకుండా వందల సంఖ్యలో ఆలయాల్లో క్యూ కట్టారు వివిధ ఆలయాల్లో భక్త ఆదరణతో మండలంలోని అన్ని ఆలయాలు భక్తులతో కిటికిటి లాడింది, ఆలయాలన్నీ గోవింద నామస్మరణతో మార్మోగాయి,



# స్పీడ్గా వెళ్లి చెట్టును ఢీకొట్టాడు..!

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31



సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీంపూర్ ఆఫీస్ దగ్గర ఈరోజు మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. పటాన్చెరు పరిధి ఇస్నాపూర్కు చెందిన యువకుడు బగ్గ రామారావు తన స్కూటీపై వేగంగా వెళ్తూ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

